నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | బుధవారం 10 జనవరి 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

సత్యదేవుని ఆశీస్సులు తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

గూడెం ఆయకట్టు సుభిక్షంగా ఉండాలి

● కేసీఆర్ సర్కారుతోనే రైతులకు న్యాయం

● మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

దండేపల్లి, జనవరి 9: శ్రీ సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో గూడెం ఆయకట్టు ప్రాంతం సుభిక్షంగా ఉండాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామిని స్థానిక నాయకులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు దివాకర్‌రావును సన్మానించి, శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ సింహద్వారం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రెండోపంటకు నీరందే విషయంలో ఎత్తిపోతల పథకంలో ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. 42వ డిస్ట్రిబ్యూటరీ వరకు నీరందాలని, సమృద్ధిగా పంటలు పండి నియోజకవర్గ రైతులు సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశామని అన్నారు. ఆనాడు కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన ఎల్లంపెల్లి ప్రాజెక్టు, గూడెం ఎత్తిపోతలతో 30 వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలంగా మారినట్లు తెలిపారు. ఎత్తిపోతల పథకంలో తరుచూ తలెత్తుతున్న ఇబ్బందులకు అడ్డుకట్ట వేసేందుకు గతేడాది కేసీఆర్ చొరవతో ఇంతకుముందు ఉన్న జీఆర్(గ్లాస్ రీఎన్‌ఫోర్స్‌డ్) పైపులు తొలగించి రూ.20కోట్లతో మైల్డ్ స్టీల్(ఎంఎస్)పైపులు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. రైతులకు సాగు నీరు అందించేందుకు ఇబ్బంది కాకుండా వేసవిలో 2.7కిలో మీటర్ల పైపులైన్ పనులు ప్రారంభించి పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, లక్షెట్టిపేట, దండేపల్లి బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, చుంచు చిన్నయ్య, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అక్కల రవి, బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాదం శ్రీనివాస్, మందపెల్లి శ్రీనివాస్, బండారి మల్లేశ్, బండారి వెంకటేశ్, సురేందర్, ముద్ద సాని తిరుపతి, గొల్లపెల్లి అజయ్, ముచ్చర్ల తిరుపతి, మగ్గిడి శ్రీనివాస్, రాజయ్య, దమ్మ సునీల్, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

గురుకులాల్లో ప్రవేశాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 9: జిల్లాలోని గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గురుకులాల ప్రిన్సిపాళ్లు సురేశ్, అనితతో కలిసి టీజీ సెట్ ప్రవేశ పరీక్ష ఫ్లెక్సీని మగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ గిరిజన గురుకులాల ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు ఓంకార్ కృష్ణ, సత్యనారాయణ, మాన్కు, ఆనంద్ రావు, వెంకటేశ్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎస్పీ సురేశ్‌కుమార్

వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టండి

కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్ కుమార్

కాగజ్‌నగర్, జనవరి 9: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టి, నిత్యం వ్యాయామం చేయాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్ సూచించారు. కాగజ్‌నగర్‌లోని పట్టణ పోలీస్ స్టేషన్‌లో శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు, పోలీస్ కుటుంబాలకు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతంగా సేవలందిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో టీవీ, మొబైల్ అధికంగా వాడడంతో కంటి సమస్యలు అధికమవుతున్నాయని చెప్పారు. త్వరలో ఆసిఫాబాద్‌లో కూడా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, పట్టణ సీఐ స్వామి, రూరల్ సీఐ నాగరాజు, సీనియర్ ఆప్తమాలజిస్ట్ అశోక్, కో ఆర్డినేటర్ మహేందర్, ఎస్ఐలు అంజయ్య, శ్రీకాంత్, రమన్ కుమార్, సోనియా, సిబ్బంది